RNI-TELTEL/2017/72695

10 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :252

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

**స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...**

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167

## రాజాసింగ్‌కు బెయిల్..
## చర్లపల్లి జైలు నుంచి రిలీజ్

- విద్వేష వ్యాఖ్యల కేసులో అరెస్టయిన రాజా సింగ్
- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- మీడియాతో మాట్లాడరాదని, ర్యాలీలు చేపట్టరాదని షరతు
- మతాలను కించపరిచే వ్యాఖ్యలు చేయవద్దని సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎమ్మెల్యే రాజాసింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ప్రయోగించిన పీడీ యాక్ట్ ను హైకోర్టు ఎత్తివేసింది. ఈక్రమంలో న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. మూడు నెలల పాటు సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టకూడదని రాజాసింగ్ ను ఆదేశించింది. జైలు నుంచి విడుదలయ్యే సందర్భంలో ఎలాంటి ర్యాలీలు చేయకూడదని నిర్దేశించింది. మీడియాలో కానీ సోషల్ మీడియాలో కానీ అభ్యంతరకర పోస్ట్ లు, కామెంట్స్ చేయకూడదని తెలిపింది. హైకోర్టు ఆర్డర్ కాపీ వచ్చిన తరువాత బెయిల్ పై రాజాసింగ్ బయటకు రానున్నారు.

**పీడీ యాక్ట్ కు బెయిల్ ఉండదు**

" పీడీ యాక్ట్ కు బెయిల్ ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం రాజాసింగ్ పై పెట్టిన పీడీ యాక్ట్ ను హైకోర్టు ఎత్తివేసింది. ఈ రోజే రాజా సింగ్ విడుదల అవుతారు" అని బీజేపీ లీగల్ సెల్ కు చెందిన సీనియర్ న్యాయవాది ఆంటోనీరెడ్డి తెలిపారు.

**రెండు నెలలుగా జైల్లోనే..**

వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే అభియోగాలతో సెప్టెంబర్ 2 న రాజాసింగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ పరిణామం జరిగిన మూడు రోజులకే (సెప్టెంబర్ 5న)

వివరాలు 2లో..

# నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారేమో?

## ప్రగతి భవన్ లా రాజ్ భవన్ కాదు...

## రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై ఆగ్రహం

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోకి రాజ్ భవన్ ను లాగే యత్నం చేశారన్న తమిళిసై
- అందుకే తుషార్ పేరును తెరమీదకు తెచ్చారని ఆరోపణ
- తుషార్ తన వద్ద ఏడీసీగా పనిచేశారని వెల్లడి
- పరిశీలన తర్వాతే బిల్లులపై సంతకం పెడతానన్న గవర్నర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రభు త్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు బిల్లు ఎందుకని ప్రశ్నించారు. కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు చెల్లుబాటుపై తమకు అనేక సందేహాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులపై ఉన్న అనుమానాలను తీర్చాల్సి ఉందని, అందుకే బిల్లుల ఆమోదానికి కొంత సమయం పడుతోం దన్నారు. ఈలోపే తనపై తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. కావాలనే బిల్లులను ఆపుతున్నారనేది అవాస్తవ మని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను సమగ్రంగా పరిశీలిస్తున్నామ ని చెప్పారు. విద్యార్థి సంఘాలతో రాజ్ భవన్ ముందు ఆందో ళనలకు రెచ్చగొడుతు న్నారని తమిళిసై చెప్పారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో గవర్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ప్రగతి భవన్‌లా కాదు.. రాజ్‌భవన్**

రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా రాజ్‌భవన్‌కు వెళ్లి నిరసన

వివరాలు 2లో..



## భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ ప్రమాణం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. ఉపరాష్ట్రపతితో పాటు, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమ క్షంలో లాంఛనంగా ఈ కార్యక్రమం సాగింది. 44 ఏళ్ల క్రితం తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ ప్రధాన

వివరాలు 2లో..

## 30 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నా...
## ఎప్పుడూ నిబంధనలు ఉల్లంఘించలేదు

- గంగుల ఇంటిలో ముగిసిన ఐటీ, ఈడీ సోదాలు
- దుబాయి నుంచి కరీంనగర్ చేరిన గంగుల
- దర్యాప్తు సంస్థలకు సహకరించేందుకే దుబాయి నుంచి వచ్చానని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గ్రానైట్ ఎగుమతుల్లో అక్ర మాలంటూ ఆదాయపన్ను, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో బుధ వారం సోదాలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ సోదాల్లో భాగంగా తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ ఇల్లు, కార్యాలయాలపై అధికారులు సోదాలు జరిపారు. బుధవారం ఉదయం నుంచి మొదలైన ఈ సోదాలు రాత్రి దాకా కొనసాగాయి. సోదాల సందర్భంగా గంగుల ఇంటి నుంచి పలు పత్రాలను అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే...ఇటీవలే కుటుంబం తో కలిసి దుబాయి పర్యటనకు వెళ్లిన మంత్రి గంగుల కమలాకర్... తన ఇంటిపై

వివరాలు 2లో..

## ఈ గవర్నర్ మాకొద్దు.. తొలగించండి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ ల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. కొంతకాలంగా రాష్ట్రంలో కొనసాగుతున్న వివాదం తాజాగా ఢిల్లీకి చేరింది. ఇలాంటి గవర్నర్ మాకొద్దంటూ డీఎంకే ప్రభుత్వం ఏకంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మెమోరాండం సమర్పించింది. గవర్నర్ ను

వివరాలు 2లో..



## టీఆర్ఎస్‌వి ఉత్త మాటలు.. కేసీఆర్‌ను ఆహ్వానించినం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ ను ఆహ్వానించలేదన్న టీఆర్ఎస్ పార్టీ వాదనను కేంద్ర ప్రభుత్వం ఖండించింది.స్వయంగా ఈ కార్యక్రమానికి రావాలని సీఎం కేసీఆర్ కు రాసిన లేఖను కేంద్రమంత్రి మన్ సుఖ్ మాండవీయ విడుదల చేశారు. కార్యక్రమ ఆహ్వాన లేఖను

వివరాలు 2లో..

## అభివృద్ధి కార్యక్రమంలో రాజకీయం అవసరం లేదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానుండటం రామగుండం ప్రజల అదృష్టమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. రైతులకు మేలు చేయడానికి, వారి ఆదాయం రెట్టింపు చేసేందుకు మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక వ్యవసాయ రంగంలో జరిగిన సంస్కరణలతో రైతుల ఆత్మహత్యలు

వివరాలు 2లో..

## ఎస్టీల రిజర్వేషన్ల శాతం పెంచిన తెలంగాణ సర్కారు!




- ప్రస్తుతం తెలంగాణలో ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు
- ఎస్టీల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన టీఆర్ఎస్ సర్కారు
- అందుకనుగుణంగా సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరణ
- రోస్టర్ పాయింట్లను కూడా ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ సర్కారు బుధవారం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) కేటగిరీ కింద గిరిజనులకు కేటాయించిన రిజర్వేషన్ల శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం తెలంగాణలో ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు అమలు అవుతుండగా... తాజాగా దానిని

వివరాలు 2లో..

## మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసు సీవీ ఆనంద్ నేతృత్వంలో సిట్

మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసులో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలో పనిచేయనుంది. ఇందులో సభ్యులుగా నల్లగొండ ఎస్పీ రెమా రాజేశ్వరి, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్ శింగేనావర్, శంషాబాద్ డీసీపీ ఆర్.జగదీశ్వర్ రెడ్డి, నారాయణ్ పేట్ ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, రాజేంద్ర నగర్ డివిజన్ ఏసీపీ బి.గంగాధర్, మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో



లక్ష్మీ రెడ్డిని నియమించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్

వివరాలు 2లో..

# రాజాసింగ్‌కు బెయిల్..
# చర్లపల్లి జైలు నుంచి రిలీజ్

-మొదటి పేజి తరువాయి

ఆయనపై పోలీసులు పీడీ యాక్టు ప్రయోగించారు. చర్లపల్లి జైలుకు తరలించారు. అప్పటి నుంచి.. అంటే దాదాపు రెండు నెలలుగా రాజాసింగ్ జైల్లోనే ఉంటున్నారు. ఆయనపై సస్పెన్షన్ ను ఎత్తేయాలంటూ బీజేపీలోని సెకండ్ క్యాడర్, హిందుత్వ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. చివరకు బీజేపీ జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలో కూడా వారి ముందు రాజాసింగ్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, పలు హిందూ సంఘాలు నిరసనలకు దిగారు. రాజాసింగ్ ను బీజేపీ సస్పెండ్ చేయడంతో ప్రజలు, హిందుత్వవాదులు, పార్టీ క్యాడర్ లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

**త్వరలో పార్టీ సస్పెన్షన్ ఎత్తివేత ?**

రాజాసింగ్ పై విధించిన సస్పెన్షన్ ను ఎత్తేసే అంశంపై రాబోయే రెండు, మూడు రోజుల్లో బీజేపీ హైకమాండ్ తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల కిందటే రాజాసింగ్ భార్య ఉషాబాయీ బీజేపీ స్టేట్ ఆఫీసుకు వచ్చి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ని కలిసి దీనిపై చర్చించి వెళ్లారు. ఇక సస్పెన్షన్ పై బీజేపీ షోకాజ్ నోటీసు ఇవ్వగా.. దీనికి రాజాసింగ్ ఇది వరకే వివరణ ఇస్తూ లేఖ రాశారు. దీనిపై క్రమశిక్షణ సంఘం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రాజాసింగ్ వివరణ ఇదీ..**

కమెడియన్ మునావర్ ఫారుఖీపై తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూనే.. మహ్మద్ ప్రవక్తపై వివాదస్పద వ్యాఖ్యలు ఏమీ చేయలేదని, పైగా హిందూ ధర్మ రక్షణ కోసం తాను పోరాడుతున్నందుకు ఎంఐఎం, టీఆర్ఎస్ కుట్ర పన్ని తనపై తప్పుడు కేసులు బనాయించాయని రాజాసింగ్ క్రమశిక్షణ సంఘానికి ఇచ్చిన వివరణలో రాజాసింగ్ పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ సైతం రాజాసింగ్ విషయంలో మొదటినుంచీ పూర్తి సానుకూలంగా ఉన్నారు. దీంతో పాటు జైలు నుంచి రాజాసింగ్ ను బయటకు తెచ్చేందుకు న్యాయపరమైన సాయం కూడా అందించారు. రాజాసింగ్? ను పీడీ యాక్ట్? నుంచి బయటకు రప్పించేందుకు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావులు తమ వంతు ప్రయత్నాలు చేసిన సంగతి తెలిసిందే.

## ఈ గవర్నర్ మాకొద్దు..
## తొలగించండి

-మొదటి పేజి తరువాయి

వెంటనే తొలగించాలని కోరింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పని చేయకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారని స్టాలిన్ సర్కారు ఆరోపించింది. ప్రజలకు సేవ చేయకుండా తమకు మోకాలడ్డుతున్నారని విమర్శలు గుప్పించింది. గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు చేసిన ప్రమాణాలను ఆర్ఎన్ రవి ప్రస్తుతం లెక్కచేయడంలేదని, నిబంధనలకు, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని డీఎంకే నేతలు ఆరోపిస్తున్నారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని కాపాడతానంటూ చేసిన ప్రమాణాన్ని ఆయన ఉల్లంఘించారని విమర్శిస్తున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు సేవ చేయడం కోసం ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులను ఉద్దేశపూర్వకంగా అపేస్తున్నారని మండిపడుతున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ పాస్ చేసి పంపిన 20 బిల్లులను తొక్కిపెడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. బాధ్యత గల పదవిలో ఉండి కూడా ఆర్ఎన్ రవి చేసే వ్యాఖ్యలు కొన్ని వర్గాల ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ప్రభుత్వం ఆరోపించింది. ప్రభుత్వంపై తిరగబడేలా పరోక్షంగా ఆయన చేసిన వ్యాఖ్యలను కూడా రాష్ట్రపతికి సమర్పించిన మెమోరాండంలో తమిళనాడు సర్కారు వివరించింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే గవర్నర్ గా కొనసాగడానికి ఆర్ఎన్ రవి అనర్హుడని తెలిపింది.

## అభివృద్ధి కార్యక్రమంలో రాజకీయం అవసరం లేదు

-మొదటి పేజి తరువాయి

చాలా తగ్గాయని చెప్పారు. ఒక బస్తా యూరియా ఖరీదు రూ. 3700 అయితే రూ. 3500 సబ్సిడీ ఇచ్చి రైతులకు రూ.200కే కేంద్రం అందిస్తోందన్నారు. రైతును రాజును చేయడమే మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని బండి సంజయ్ తెలిపారు. ఈనెల 12వ తేదీన %=ఖీజూ%తో పాటు మూడు జాతీయ రహదారులను మోడీ ప్రారంభించనున్నారని సంజయ్ వెల్లడించారు. 75అసెంబ్లీ నియోజకవర్గాల్లో %బాజణ% స్క్రీన్ లను ఏర్పాటు చేసి రైతులందరూ మోడీ పర్యటనను వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో రాజకీయం అవసరం లేదన్న బండి సంజయ్...అందరం కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## టీఆర్ఎస్‌వి ఉత్త మాటలు..
## కేసీఆర్‌ను ఆహ్వానించినం

-మొదటి పేజి తరువాయి

సీఎం ముఖ్య కార్యదర్శికి రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సీఈవో స్వయంగా వెళ్లి ఇచ్చారని ఆయన తెలిపారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 12న రామగుండం పట్టణానికి రానున్నారు. ఆ రోజున నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం ఎన్టీపీసీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు హాజరై ప్రసంగించనున్నారు. సత్తుపల్లి కొత్తగూడెం రైల్వే లైనును అధికారికంగా ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాష్ట్రానికి మంజూరైన 3 నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా మోడీ రామగుండం వేదికగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఎస్టీల రిజర్వేషన్ల శాతం పెంచిన తెలంగాణ సర్కారు!

-మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం 10 శాతానికి పెంచింది. ఫలితంగా తెలంగాణలో భర్తీ అయ్యే ప్రతి పదో ఉద్యోగం ఎస్టీలకు దక్కనుంది. ఎస్టీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం... అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ను సవరించింది. అంతేకాకుండా ఉద్యోగాల భర్తీకి సంబంధించి రోస్టర్ పాయింట్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. తెలంగాణ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంతో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత మేర గిరిజనులకు లబ్ధి చేకూరనుంది.

## నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారేమో?

-మొదటి పేజి తరువాయి

తమిళిసై మండిపడ్డారు. రాజ్‌భవన్ ఎప్పుడూ అందరికీ అందుబాటులోనే ఉంటుందన్నారు. రాజ్ భవన్ కు వచ్చేవారిని ఎవరూ అడ్డుకోవడం లేదని, ప్రగతిభవన్‌లా కాదని, రాజ్‌భవన్ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు. ఎవరైనా రాజ్‌భవన్‌కు రావొచ్చు... విజ్ఞప్తులు ఇవ్వొచ్చు న్నారు. తాను ఎలాంటి సమస్యలైనా చర్చించేందుకు సిద్ధం గా ఉన్నానని స్పష్టం చేశారు.

**బిల్లులను తొక్కిపెట్టాననడం సబబు కాదు**

'యూనివర్సిటీల ఉమ్మడి నియామక బోర్డుపై ప్రక్రియ కొనసాగుతోంది. నేను ఎలాంటి బిల్లులు ఆపలేదు. బిల్లులను తొక్కిపెట్టాననడం సబబు కాదు. కొత్త విధానంపై సందేహాలు ఉన్నాయి. కొత్త విధానం అవసరమా..? కాదా..? అని పరిశీలిస్తున్నాం. బోధనా పోస్టులను భర్తీ చేయాలని మొదటి నుంచి చెబుతూనే ఉన్నాను. కొత్త నియామక బోర్డు అవసరం ఏమొచ్చింది..? వీసీ పోస్టులు కూడా చాలా రోజులుగా ఖాళీగా ఉన్నాయి. నేను పదే పదే డిమాండ్ చేశాక వీసీలను నియమించారు' అని చెప్పారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరానని చెప్పారు. ఖాళీగా ఉన్న పోస్టులపై ఇప్పటికే సమగ్ర నివేదిక ఇచ్చానని అన్నారు.

**వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు..?**

తాను జిల్లాల పర్యటనలో ఉన్నప్పుడు అధికారులు కనీసం ప్రొటోకాల్ పాటించలేదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మాట్లాడదని ప్రశ్నించారు. తన పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే సంబంధిత అధికారులకు పంపిస్తామని చెప్పారు. ప్రొటోకాల్ పాటించేవారైతే తనకు స్వాగతం పలికేందుకు రాని అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు.

**నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారన్న అనుమానం ఉంది**

మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో కూడా రాజ్ భవన్ ను లాగాలని చూశారని తమిళిసై చెప్పారు. రాజ్ భవన్ పై రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాంహౌస్ ఆడియో టేప్ విషయంలోనూ రాజ్ భవన్ ప్రస్తావన వచ్చిందన్నారు. తన మాజీ ఏడీసీ తుషార్ పేరును ఉద్దేశపూర్వకంగా తీసుకొచ్చారని, తుషార్ గతంలో తనకు ఏడీసీగా పని చేశారని తెలిపారు. తన ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారన్న అనుమానం కలుగుతోందని తమిళిసై చెప్పారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతోందని చెప్పారు.

## భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ ప్రమాణం

-మొదటి పేజి తరువాయి

న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేస్తే, ఇప్పుడు తనయుడు అత్యున్నత పీఠాన్ని అధిరోహించడం భారత న్యాయవ్యవస్థలో తొలిసారి. కొత్త ప్రధాన న్యాయమూర్తి ఈ పదవిలో సరిగ్గా రెండేళ్లు కొనసాగుతారు.ఏడేళ్లు సీజేఐగా రికార్డు సృష్టించిన జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ 44 ఏళ్ల క్రితం జస్టిస్ డీవై చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి 7 ఏళ్ల అయిదు నెలలపాటు ఆ పదవిలో కొనసాగి సుదీర్ఘకాలం కొనసాగిన సీజేఐగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఆ స్థానానికి చేరుకుంటున్న జస్టిస్ చంద్రచూడ్ 2024 నవంబర్ 10వరకు సీజేఐగా కొనసాగుతారు. 1959 నవంబరు 11న బాంబేలో జన్మించిన జస్టిస్ చంద్రచూడ్ 2016 మే 13న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. అంతకు ముందు 2000 మార్చి 29న బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన 2013 అక్టోబరు 31న అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. అంతకు ముందు 1998 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ అడిషినల్ సొలిసిటర్ జనరల్‌గా పని చేశారు. అమెరికాలోని హార్వర్డ్ లా స్కూల్‌లో 1983లో స్కాలర్‌షిప్ మీద ఎల్ఎల్ఎం డిగ్రీ చేశారు. అక్కడ అత్యధిక మార్కులు సాధించి జోసెఫ్ హెచ్.బీలె ప్రైజ్ దక్కించుకున్నారు. జ్యుడిషియల్ సైన్సెస్‌లో డాక్టరేట్ పూర్తి చేసే వరకు (1986) అదే యూనివర్సిటీలో ఉన్నారు. అంతకు ముందు ఢిల్లీ సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనమిక్స్‌లో బీఏ, ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లా సెంటర్‌లో ఎల్ఎల్‌బీ చేశారు.

ముంబయి యూనివర్సిటీ, అమెరికాలోని ఒక్లహోమా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో సందర్శక ఆచార్యుడు(విజిటింగ్ ప్రొఫెసర్)గానూ సేవలందించారు. మహారాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. ఆయన న్యాయవాదిగా ఉన్నప్పటి నుంచి సామాజిక అంశాలపై సూక్ష్మదృష్టి సారించిన వ్యక్తిగా పేరుంది. హెచ్ఐవీ-ఎయిడ్స్ సోకిన కారణంగా ఉద్యోగం కోల్పోయిన ఓ కార్మికుడి తరపున 1997లో ఆయన వాదించి బాధితుడికి న్యాయం చేశారు. వెట్టిచాకిరిలో కూరుకుపోయిన మహిళలు, మత, భాషాపరమైన అల్పసంఖ్యాకుల హక్కుల కోసమూ ఆయన న్యాయస్థానాల్లో వాదనలు వినిపించి బాధితుల పక్షాన నిలిచారు. 38 ఏళ్ల చిన్నవయస్సులోనే 1998లో సీనియర్ అడ్వొకేట్ హోదా పొందారు. తర్వాత అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులై 2000 మార్చి 29న బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంతవరకూ ఆ పదవిలో కొనసాగారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన 734 తీర్పుల్లో భాగస్వాములయ్యారు. అందులో 520 దాకా ఆయన సొంతంగా రాశారు. ఆయన సుప్రీంకోర్టు ఈ-కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే కోర్టు విచారణలను ప్రత్యక్షప్రసారం చేసే మౌలికవసతులను కల్పించారు. అయోధ్య, శబరిమల, సెక్షన్ 377, గర్భవిచ్ఛిత్తి, ఆధార్ చట్టాన్ని మనీ బిల్లుగా ఆమోదించడం వంటి కేసుల్లో కీలక తీర్పులిచ్చారు.

**సవాళ్ల స్వాగతం**

సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ చంద్రచూడ్ ముందు పలు సవాళ్లు ఉన్నాయి. న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, న్యాయవ్యవస్థలో మౌలికసదుపాయాల కల్పన, పెండింగ్ కేసులను పరిష్కరించడం, వేగంగా న్యాయం అందించడం అందులో ప్రధానమైనవి. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, ఎలక్టోరల్ బాండ్ స్కీం కేసుల్లో ఎలా వ్యవహరిస్తారోనన్న ఉత్కంఠ న్యాయనిపుణుల్లో వ్యక్తమవుతోంది.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసు
## సీవీ ఆనంద్ నేతృత్వంలో సిట్

-మొదటి పేజి తరువాయి

లసెక్రెటరీ ఆదేశాలను జారీ చేశారు.

**అక్టోబర్ 26న సాయంత్రం**

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో ఉన్న టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్ రెడ్డి (తాండూరు), రేగా కాంతారావు (పినపాక), బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్), గువ్వల బాలరాజు (అచ్చంపేట) అక్టోబర్ 26న సాయంత్రం హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ప్రత్యక్షమయ్యారు. ఇద్దరు స్వామిజీలు, మరో వ్యక్తి కలిసి టీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరేలా ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించారంటూ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అదే రోజు రాత్రి మొదట ముగ్గురు ఎమ్మెల్యేలు.. తర్వాత కాసేపటికి మరో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పోలీసులు ప్రగతి భవన్‌కు తీసుకెళ్లారు. ఆ రోజు నుంచి నలుగురు ఎమ్మెల్యేలు తమకు తాముగా ప్రగతి భవన్ నుంచి బయటికి రాలేదు. తాను పార్టీ లైన్‌లోనే పని చేశానని, ఎమ్మెల్యేల కొనుగోళ్లపై కేసీఆర్ ప్రెస్‌మీట్ ఉండబోతున్నదని, మరికొన్ని రికార్డింగులు బయటకు వస్తాయని ఫేస్‌బుక్‌లో వరుసగా రెండు రోజులు రేగా కాంతారావు పోస్టింగులు పెట్టారు. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలోనూ టచ్‌లోకి రాలేదు. గువ్వల బాలరాజుతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒకరు ఫోన్‌లో మాట్లాడిన రికార్డింగ్ రెండు, మూడు రోజులు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది.

**నలుగురు ఎమ్మెల్యేలు కన్నెత్తి చూడలేదు**

మునుగోడు ఉప ఎన్నికలో తమకు కేటాయించిన గ్రామాల వైపు నలుగురు ఎమ్మెల్యేలు కన్నెత్తి చూడలేదు. తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లలేదు.

కుటుంబ సభ్యులు, మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారంపై అనేక సందేహాలు ఉన్నాయి. ఈ వివాదం కోర్టుల్లో పెండింగ్‌లో ఉంది.

## 30 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నా...
## ఎప్పుడూ నిబంధనలు ఉల్లంఘించలేదు

-మొదటి పేజి తరువాయి

ఐటీ, ఈడీ అధికారులు దాడులు చేసిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఆయన తిరుగు ప్రయాణమయ్యారు. రాత్రికి కరీంనగర్ చేరిన ఆయన ఐటీ, ఈడీ అధికారుల దాడులపై స్పందించారు. గడచిన 30 ఏళ్లుగా తాను గ్రానైట్ వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. అయితే ఏనాడూ తాను నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నారు. తనపైనా, తన వ్యాపారాల పైనా చాలా మంది ఐటీ, ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దర్యాప్తు సంస్థలకు సహకరించేందుకే తాను దుబాయి నుంచి తిరిగి వచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఐటీ, ఈడీ దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## శబ్ద కాలుష్య నివారణకై ప్రత్యేక డ్రైవ్

**సుల్తానాబాద్ :** అధిక శబ్దంతో రవాణా సాగిస్తున్న వాహనాలకు పోలీసులు భారీ జరిమానాలు విధించారు. బుధవారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ సమీపాన రాజీవ్ రహదారిపై అధిక శబ్దంతో ప్రయాణం చేస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకొని శబ్దాలు వచ్చి హారన్ లను తొలగించారు అనంతరం వాహనదారులకు జరిమానాలు విధించారు ఈ సందర్భంగా సిఐలు ఇంద్రసేనారెడ్డి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాలకు కంపెనీలు ఏర్పాటు చేసిన ఆరన్ కాకుండా అధికంగా శబ్దం వచ్చే హారన్ లను బిగించి శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు ఇకముందు తరచూ దాడులు నిర్వహిస్తామని వాహనదారులు ఎట్టి పరిస్థితిలో అధిక శబ్దం వచ్చే హారన్ లను బిగించవద్దని తక్షణమే వాటిని తొలగించాలని అన్నారు ద్విచక్ర వాహనదారులు అధికంగా శబ్దం వచ్చే బుల్లెట్ యమహా కు ఉన్న సైలెన్సర్లను తొలగించాలని సూచించారు అలాగే ప్రతి వాహనదారులు విధిగా ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాల నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అశోక్ రెడ్డి వినీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతకు మేలు చేయడమే లక్ష్యం - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

**పెద్దపల్లి రూరల్ :** ఆరుగాలం కష్టం చేసి పంటలు పండిస్తున్న అన్నదాతకు మేలు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ రైతుబాంధవుడిగా నిలిచాడన్నారు. రైతుబంధుతో పెట్టుబడి సాయం, రైతు బీమాతో మరణించిన రైతు కుటుంబానికి రూ. 5లక్షల సాయం, 24 గంటల ఉచిత విద్యుత్ తదితర రైతులకు మేలు చేసే పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పీటీ-సీ బండారి రామ్మూర్తి, పీఏసీఎస్ ఛైర్మెన్ మాదిరెడ్డి నరసింహా రెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సర్పంచ్ జయప్రద సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ జాన్, గ్రామ శాఖ అధ్యక్షుడు చాంద్ పాషా, సహకార డైరెక్టర్‌లు జైపాల్, నాయకులు సంపత్ రెడ్డి, ఈదునూరి నర్సింగ్, సల్లు, ఆవుల లక్ష్మయ్య, గోపాల్ రెడ్డి, మొగిలి, శంకర్, రాజేశం, ఐలయ్య, రాయమల్లు, నర్సయ్య, నాగరాజు, యూసుఫ్, రైతులు, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అమీర్పేట్ లో గన్ తో యువకుడి హల్ చల్..

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని అమీర్ పేట్ లో గన్ కలకలం చోటుచేసుకుంది. అమీర్ పేట్ బిగ్ బజార్ వద్ద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బందికి సాయి కుమార్ అనే వ్యక్తి గన్ తో పట్టుబడ్డాడు. ఆ ప్రాంతంలో పలువురితో గొడవ పడుతుండగా పెట్రోలింగ్ కోసం వెళ్లిన పోలీసులు సాయి కుమార్ వద్ద పిస్టోల్, ఆరు రౌండ్ల లైవ్ బులెట్స్ స్వాధీనం చేసుకున్నారు. సాయి కుమార్ ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. పోలీస్ ల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ముందుంటా

## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి...



కా(ప్రా/శుభ తెలంగాణ )ఉప్పల్ నియోజకవర్గం లోని జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాషి రెడ్డి తెలిపారు. బుధవారం చర్లపల్లి లోని సిఐఏ ఆడిటోరియంలో కా(ప్రా (ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి,ఆర్థికంగా తోడు ఉండేందుకు వారు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ.ముందుగా తన వంతు సహాయంగా లక్ష రూపాయలను సభాముఖంగా ప్రకటించారు.అనంతరం ప్రతి ఒక్కరు కూడా జర్నలిస్టుల సంక్షేమానికి ఆర్థికంగా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందేలా మాట్లాడి కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఉన్న జర్నలిస్టులకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి వచ్చే మూడు లక్షలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష, సోమశేఖర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పిసిసి కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కా(ప్రా (ప్రెస్ క్లబ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పిస్తానని సభ ముఖ్యంగా ప్రకటించారు.ఇన్సూరెన్స్ కి అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తానని అన్నారు.అనంతరం బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కావలసిన సహాయ సహకారాలను తాను అందిస్తానని తెలిపారు.అనంతరం మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి మాట్లాడుతూ (ప్రెస్ క్లబ్ అదనపు భవనానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని ప్రకటించారు .టిఆర్ఎస్ నేత జోన్ల ప్రభాకర్ రెడ్డి జర్నలిస్టుల కార్పస్ పండు కింద 50000 రూపాయలు ప్రకటించారు. వంజరి ప్రవీను 25000, వంశరాజ్ మల్లేష్ 21, బిజెపి నేత మర్రి మోహన్ రెడ్డి 10 వేలు, రామ తులసి 10,000 ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, సింగిరెడ్డి శిరీష రెడ్డి, శాంతి సాయి జన్ శేకర్, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాసు, మాజీ కార్పొరేటర్ పావనీ రెడ్డి, కొత్త రామారావు, ధన్పాల్ రెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ రోషి రెడ్డి, సీ ఐ ఎ అధ్యక్షులు గోవింద్ రెడ్డి, కాటే పల్లి రవీందర్ రెడ్డి, మిట్టపల్లి విజయ్ గౌడ్, రవీందర్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, కా(ప్రా (ప్రెస్ క్లబ్ అధ్యక్షులు - శనిగరం అశోక్ ప్రధాన కార్యదర్శి- గడ్డమీది బాలరాజ్ ,కోశాధికారి- లక్కడి బాల్ రెడ్డి.,ఉపాధ్యక్షులుపలుగుల పవన్ కుమార్.ఎండి.ఫిరోజు జాయింట్ సెక్రటరీ కాసుల సాంబశివుడు గౌడ్.ఆంజనేయులు.ఈసీ సభ్యులు హరీష్, కిరణ్, నర్సింహా సత్యనారాయణ.సీనియర్ జర్నలిస్టులు మోతె వెంకట్ రెడ్డి, చంద్రమోహన్, కె.సి.మోహన్, సహదేవ చారి, క్యాసాని సత్యనారాయణ, పంజల శ్రీనివాస్ గౌడ్, అధిములం శ్రీనివాస్, విజయ్,బెలిదే అశోక్,సురేష్, సిర శ్రీనివాస్, వెంకట్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు వెన్నా అశోక్ దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం లోని కాల్వ బజారు కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మద్దెల అన్నపూర్ణ-ప్రసాద రావు దంపతుల ఏకైక పుత్రిక స్పందన వివాహ వేడుకకు హాజరై నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ ఎస్ సి విభాగ నియోజకవర్గ అధ్యక్షులు వెన్నా అశోక్ కుమార్ -సునీత దంపతులు .

## మంచినీటి కొరకై ప్రత్యేక జంక్షన్లు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ గారికి ధన్యవాదాలు తెలిపిన బస్తివాసులు





చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ, కుమ్మరి కుంట, మర్రిచెట్టు ప్రాంతం మరియు మార్కండేయ టెంపుల్ ప్రాంతాల్లో మంచినీటి లో ప్రెజర్ వలన ఇబ్బంది కలుగుతుందని స్థానిక ప్రజలు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ దృష్టికి తేవడం జరిగింది,
వెంటనే స్పందించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి మంచినీ టిజంక్షన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది ఈరోజు ఆ జంక్షన్ ఏర్పాటు పనులను బన్నాల గీత ప్రవీణ్ కార్పొరేటర్ పర్యవేక్షించడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి ప్రెషర్ పెరిగే విధంగా జంక్షన్ లో ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది వెంటనే స్పందించి జంక్షన్ పనులను ప్రారంభింపజేసిన GM జాన్ షరీఫ్ గారికి కార్పొరేటర్ గీత ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రత్యేక చొరవ తీసుకొని చెప్పిన వెంటనే అధికారులతో మాట్లాడి జంక్షన్లు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి బస్తివాసులు ప్రత్యేక,లి ధన్యవాదాలు తెలిపారు
ఈ కార్యక్రమంలో పలు కాలనీలా బస్తివాసులు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల రెడ్డి, మహమూద్, బీరప్ప గడ్డ బాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి



- పురాతనమైన సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం అభివృద్ధి
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ : 600 సంవత్సరాల చరిత్ర కలిగిన సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం అభివృద్ధి కోసం ఎంతో శ్రమించి ఒప్పించి గౌరవ మున్సిపల్ శాఖ మాత్యులు కేటిఆర్ సహకారంతో హెచ్ఎండిఏ నుండి మొదటి విడతగా సుమారు 6 కోట్ల రూపాయలను కేటాయించారు. ఎమ్ఆర్డిసిఎల్ చైర్మన్ ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు బి.ఎన్.రెడ్డి. నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం నందు హెచ్ఎండిఏ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పాత్ వే పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆలయ చైర్మన్,ధర్మకర్తలు,స్థానిక నాయకులు,¯ వాచ్.ఎం.డి.ఏ.అధికారులచే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు సుధీర్ రెడ్డికి పలు సూచనలు చేయడం జరిగింది.దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న గోశాలను వెనుక బాగంలోకి తరలించాలని కోరారు. ఎన్నో సంవత్సరాల క్రితం నెలకొల్పిన బావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దాన్ని అందంగా తీర్చిదిద్దాలని కోరారు.అన్నదాన సత్రాన్ని కూడా నూతనంగా నిర్మించాలని కోరారు. ప్రస్తుతానికి ఉన్న కార్యాలయం,కొబ్బరికాయల దుకాణం కూడా తరలించాలని కోరారు. కొబ్బరికాయల దుకాణం, పూజ సామగ్రి దుకాణం, చెప్పుల దుకాణం ఒకే దగ్గర ఉండే విధంగా నిర్మాణలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.మీరు చెప్పిన విధంగా పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.గత సంవత్సర కాలంగా ఆలయం అభివృద్ధిపై అహర్నిశలు శ్రమిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ చివరికి మొదటి విడతగా 6 కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది అని తెలిపారు.600 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక,ఆలయం పరిసర ప్రాంతం అంతా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని,ప్రజలు బహిర్భూమికి వాడటంతో కనీసం కాలు కూడా పెట్టలేనంత దుర్గంధభరితంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సర క్రితమే నిర్ణయించుకుని ప్రత్యేకమైన ఆధ్యాత్మిక కేంద్రంగా, భక్తులు వచ్చి సేద తీరే విధంగా అందమైన ప్రకృతి వనంతో పాటు,నూతన గోశాల ఏర్పాటు,సీతారాముల వారి కోసం కల్యాణ మండపం,ధ్యాన మందిరం, ఎన్నో సంవత్సరాలుగా ఈ ఆలయానికి సేవ చేస్తున్న పూజారులకు గృహాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆలయ ప్రాణంగం అభివృద్ధికి అందరు పార్టీలకు అతీతంగా సహకరించాలని,ప్రతీ వ్యక్తి ఇందులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు.ఈ అభివృద్ధి పనులపై రాజీపడే ప్రసక్తే లేదని ఎలాంటి దుష్ట శక్తులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని,రాజకీయాలు,పార్టీలు పక్కన పెట్టి ఆలయం అభివృద్ధికి కలిసి అడుగులు వేయాల్సిందిగా గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్త శ్రీధర్ గౌడ్, హెచ్ఎండిఏ.అధికారులు శివారెడ్డి,ఆలయ ధర్మకర్తలు ఉమేష్ గౌడ్, వికాస్,రాజు, డివిజన్ టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ అనిల్ చౌదరి,గ్రామ పెద్దలు దాస్ గౌడ్,శ్రావణ్, నరేష్,గిరి,పొగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ సొసైటీ ఏర్పాటు కోసం గ్రామ సర్పంచ్ కి వినతి పత్రం

ఇబ్రహీంపట్నం :యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ కి మత్స్యశాఖ సొసైటీ ఏర్పాటు కొరకై బుదవారం ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు సామ బాలకృష్ణ ముదిరాజ్ మరియు ఉపాధ్యక్షులు గుండెమోని రాఘవేందర్,ముదిరాజ్ , మేకం బాలరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల జీవనోపాధి రీత్యా చెరువులలో చేపల పెంపకం మరియు చేపలు పట్టడం వారి వృత్తి అని వారి సొసైటీ ఏర్పాటు కు మా పాలక వర్గం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా కుల పెద్దలందరూ గ్రామ సర్పంచ్ గారికి మరియు పాలకవర్గం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## ప్రభుత్వం వరద ముంపు బాధితులకు హామీ పై స్పందించాలి!

- న్యూడెమోక్రసీ డిమాండ్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన వరద బాధితులు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : ప్రభుత్వం గోదావరి వరద ముంపు బాధితులకు మెట్ట ప్రాంతంలో స్థలాలు ఇచ్చి, పక్కా ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని, వరద బాధితుల ఆందోళనను పట్టించుకోకుండా ఎటు తేల్చకుండా మౌనం వహిస్తుందని, జిల్లా ప్రభుత్వ అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఫారెస్ట్ లో కలిపిన ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 10, 437 లో వరద బాధితులకు ఇంటి స్థలాలు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీని అమలు చేయాలని గోదావరి వరద బాధితులు చేస్తున్న ఆందోళనలో భాగంగా సమస్య 86వ రోజు, సమస్య పరిష్కారానికి ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడంపై బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వరద బాధితుల నిరసన శిబిరం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోరా రవి మాట్లాడుతూ గోదావరి వరదల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే సర్వే నెంబర్ 10, 437లో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేసి వరద బాధితులకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా వరద బాధితులు ఆందోళన చేస్తున్నప్పటికీ ఉలుకు, పలుకు లేకుండా ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం పరిష్కారం దిశగా చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 437 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో వరద బాధితులు టెంట్ వేసుకొని నిరసన శిబిరం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రతతో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరద బాధితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. వరద బాధితులకు ఎలాంటి ప్రమాదం జరిగినా, ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని , ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి పూనుకోకపోతే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ , బండ్ల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు మణుగూరు ఏరియా అధ్యక్షులు మలికంటి వైయస్ రెడ్డి, పావురాల లాలయ్య , రాము, వరద బాధితుల పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ లక్ష్మి , అధ్యక్షురాలు జ్యోతి, కుంజ భద్రక్క, బట్టు రవి, ముంతాజ్, జీనత్, రాములు, సాయి, అనంతలక్ష్మి, కోరం మీనాక్షి, వర్స రమ, మమత, రుక్మిణి, వసంత తదితరులు పాల్గొన్నారు

## మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నిక



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామం లో మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు నిర్వహించగా ఆ ఎన్నికలో అధ్యక్షునిగా కొండ పెద్ద మల్లయ్య, ఉపాధ్యక్షునిగా గవ్వ లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా అల్లి చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... మా ఎన్నికలకు సహకరించిన ఎంపీటీసీ శీరంశెట్టి వెంకన్న, సర్పంచ్ దమర్ల వెంకన్న మరియు మత్స్య సభ్యులకు అధికారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆజాదీకా అమృత మహోత్సవం

- ప్రిన్సిపాల్ డా.జ్యోత్స్న ప్రభ



ఎల్బీనగర్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాయత్నగర్ జాతీయ సేవా పథకం యూనిట్1 బాలుర విభాగానికి చెందిన విద్యార్థి వాలంటీర్ సుల్తాన్ మహేశ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జాతీయ సమైక్యతా క్యాంపు కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.జ్యోత్స్న ప్రభ, ఎన్ఎస్ఎస్ బాలుర విభాగ ప్రోగ్రాం అధికారి డా.చింతల రాకేశ్ భవానిలు బుధవారం రోజు ప్రకటనలో తెలియజేశారు. ఆజాదీ కా అమృత మహోత్సవం లో భాగంగా హర్యానాలో ని కురుక్షేత్ర యూనివర్సిటీ లో ఈనెల 12నుండి 18వరకు వారం రోజులు ఈ శిబిరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుండి వాలంటీర్లు వివిధ అంశాలలో జాతీయ సమగ్రతను పెంపొందించేలా శిక్షణ పొందడమే కాకుండా భిన్న సంస్కృతులను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి వాలంటీరీలను, ప్రోగ్రాం ఆఫీసర్ను అభినందించారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
10 నవంబర్ 2022
www.subhatelangana.in



## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 7200 లోకి చేరిక....






**మహబూబాబాద్ జిల్లా** : తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా కన్వీనర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్నీ మండలాల నుండి ఈ రోజు 7200 తీన్మార్ మల్లన్న టీంలో చేరారు. ఈ సందర్భంగా కన్వీనర్ మరియు సభ్యులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గత కొంత కాలంగా ప్రభుత్వ పరిపాలనను ప్రశ్నిస్తూ నిత్యం అధికార పార్టీ నాయకులు చేస్తున్న భూదందాలను తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్నాడని అలాగే తీన్మార్ మల్లన్న ఒక సొసైటీ నీ ఏర్పాటు చేసి ప్రతిరోజు నిరుపేద కుటుంబాలైనా చిన్న పిల్లలకు, పేదవారికి తన వంతు బాధ్యత సహాయ సహకారాలు అందిస్తున్నాడని ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ రోజుకి రోజుకి తెలంగాణ ప్రజల ఆదరఅభిమానాలను పొంది టీంలో చేరాడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. అంతేకాదు తీన్మార్ మల్లన్న ఒక్కడే కాదు అలాంటివారు రాష్ట్రంలో ఎంతోమంది తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రిపోర్టర్స్ పాల్గొన్నారు..

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు

**పలువురు బెల్ట్ యాజమాన్యం బైండోవర్....**




గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే నిర్వాహకులు లూజ్ మద్యం అమ్ముతున్నారని మరికొందరు అత్యాశకు పోయి కల్తీ చేస్తున్నారని దీనివల్ల మద్యం ప్రియులు ప్రాణాలు కోల్పోయి అనారోగ్యం పాలవుతున్నారని లూజు మద్యం అమ్మకాల కట్టడికై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని దీక్షకుంట, ముదిగొండ, చంద్రుగొండ, గొల్లపల్లి ,పనికర, బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి బెల్ట్ షాప్ నిర్వాహకులను తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేస్తున్నామని ఎక్సైజ్ జ్ ఎస్సై రాధాకృష్ణ తెలిపారు.

**మావల్లే ప్రభుత్వ పథకాలు నడుస్తున్నాయి**

గ్రామాల్లో బెల్ట్ షాపు లలో మద్యం అమ్ముచు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మద్యం వైన్ షాపుల కన్నా ఎక్కువ నిత్యం అమ్ముచున్నామని దీంతో ప్రభుత్వం ఆదాయానికి డోకా లేకుండా పరోక్షంగా సమకూర్తున్నామని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలు మావల్లే నడుస్తున్నాయని బెల్ట్ షాపు నిర్వాహకులు అంటున్నారు. ఇలా ప్రభుత్వానికి ఆర్థిక మనలను సమకూరుస్తున్న మాపై దాడులు ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని బెల్ట్ షాప్ నివాహకులు అంటున్నారు. మాకు సరఫరా చేసే వైన్ షాపు వారిని మాకు మద్యం సరఫరా చేయకుంటే మేము ఎలా అమ్ముతామని ప్రశ్నిస్తున్నారు. అలాంటప్పుడు వైన్ షాప్ యజమానులనే బైండోవర్ చేయాలి లేదా వారిపైనే కేసులు పెట్టాలి కానీ మా మీద ఇలా మమ్మల్ని బైండ్ ఓవర్ చేయడం విడురంగా బాధాకరంగా ఉందని బెల్ట్ షాప్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మునుగోడు ఉపఎన్నిక లో టిఆర్ఎస్ గెలుపుతో దేశంలో,రాష్ట్రంలో బిజెపి ఖతం

- మొండి గౌరెల్లి సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ

**ఇబ్రహీంపట్నం** :ప్రధానమంత్రి మోడీ అనాలోచిన విధానాలతో బడా బాబులు కి తీసుకున్న వేలకోట్ల అప్పును మోడీ మాఫీ చేయడం దుర్మార్గం.బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై దాడులు చేసి ఆర్ఎస్ఎస్, విహెచ్పి గుండాలు హత్యలు, లైంగిక దాడులు చేస్తున్న ఘటనలు పేపర్లో చాలా వస్తున్న విషయాన్ని దేశం మొత్తం గమనిస్తోంది.మునుగోడు ఉప ఎన్నిక సంబంధించి ఇవాళ నల్గొండ జిల్లాలో బిజెపి కోమటిరెడ్డి బ్రదర్స్ కుటుంబంలో చిచ్చు పెట్టి రాజకీయాల్లో లబ్ధి పొందాలనుకున్న బిజెపికి ప్రజలే గట్టి బుద్ధి చెప్పారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసరల పెరిగిన ధరలతో ప్రజలంతా సతమతమవుతూ గ్యాస్ కొనలేకపోతున్నారు.సీఎం కేసీఆర్ పిలుపుతో దేశంలోని బిజెపి ప్రభుత్వానికి పతనం మొదలయిందనే విషయం మునుగోడు ఉప్ప ఎన్నిక స్పష్టంగా కనిపిస్తుంది.అసలే కరోనాతో ఉపాధి కోల్పోయిన దేశ ప్రజలంతా మోడీ విధానాలతో, మతం పేరుతో మనుషుల మధ్య పెట్టే ప్రయత్నం చేస్తూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసింది.ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు పథకాలతో ప్రతి కుటుంబం లబ్ది పొందుతున్న ఘనత తెరాసా కే దక్కింది.గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రకృతి వనం, నర్సరీల పెంపకం, హరితహారం, డంపింగ్ యార్డ్, స్మశానవాటికలు, వైకుంఠధామాలు వంటి కార్యక్రమాలు బిజెపి పాలిత ప్రాంతాల్లో ఉన్నాయా..?ప్రధాని మోడీ ప్రభుత్వం మత విద్వేషాన్ని రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలనే ప్రయత్నం చేస్తున్న సంగతి ప్రజలంతా గమనిస్తూ ఉన్నారు.మునుగోడులో ప్రజలంతా బిజెపికి గట్టి బుద్ధి చెప్పడంతో దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ పతనం ప్రారంభం అయ్యిందని చెప్పొచ్చు.

# అను నిత్యం ప్రజల కోసం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత













**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** :ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 12వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని కండక్టర్స్ కాలనీ లో మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,విస్తృతంగా పర్యటించారు ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరగారితిన పూర్తి చేయాలని ఆమె కోరారు పినపాక నియోజకవర్గలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను రేగా కృషితో , కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు, వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించారు నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు, ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ అధ్యక్షులు కునకంచి శ్రీను , పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లుకోటి పూర్ణ చందర్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ లక్ష్మి చైతన్య రెడ్డి, బిఆర్ స్ సినియర్ నాయకులు బెల్లంకొండ రామరావు ,, మండల కార్మిక విభాగము, మర్రి సాంబిరెడ్డి, విరంరెడ్డి సతీష్, బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, ఉప అధ్యక్షుడు సట్టు అంజనేయులు , బిఆర్ స్ పార్టీ నాయకులు బెజ్జంకి కనక చారి సారపాక టౌన్ బిసి కార్యదర్శి,వల్లెపు బొబ్బిలి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు లలిత, నక్క రమాదేవి, మాజి ఎమ్ పి టి సి దాసరి వెంకటరమణ, చుక్కపల్లి బాలాజీ, దాసరి మోహన్, సాయిబాబు, కాకాని రాంబాబు, కర్రీ నాగేశ్వరరావు, తుపాకులు రవి కుమార్, అరుణ్ ప్రసాద్, పంగి సురేష్, నాగ్ రవి నాగ్ సురేష్, అశోక్, ధారా నరసింహారావు, దారా వెంకటరాములు, రెడ్డి పోగు రవి, రమేష్ , భూక్య కృష్ణ, ముడ్.మని, ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర,, గొడ్ల రాజు, నాగ్.రవి, ఫోటోగ్రాఫర్ సురేష్, సోను, చెలికాని శివరామకృష్ణ, చింతా పృద్వి,ప్రేమ్, రాజేష్, నాగ్. సందీప్, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రంజిత్ ,ఏసు చింటూ, డానియల్, మహేష్, నారాయణ, అజయ్,వేణు, రాజేష్, జానీ, మహేష్, బలరాం, ఆకాష్, మహేష్, రమేష్, సందీప్ పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులను స్మరిస్తూ మోటార్ సైకిళ్ల తో ర్యాలీ

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ**



నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అమరుడు కామ్రేడ్ తుడుం రామయ్య స్థూపం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బయ్యారం మాజీ జెడ్పిటిసి కామ్రేడ్ పూనెం బిక్షం , బయ్యారం సెంటర్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్తూపం పై పార్టీ గూడూరుడివిజన్ కార్యదర్శి పెనక వెంకన్న, దొరన్న విజ్ఞాన కేంద్రం వద్ద స్తూపంపై సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు, కాచనపల్లి అమరవీరుల స్తూపం పై సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య జండాలు ఎగరేశారు. అనంతరం కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, డివిజన్ కార్యదర్శి పెనక వెంకన్నలు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం జరుగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది వీరులు నవంబర్ నెలలోనే తమ విలువైనటువంటి ప్రాణాలను అర్పించారని కావున నవంబర్ నెల భారత విప్లవోద్యమంలో ప్రత్యేకతను సంతరించుకుందని దానిలో భాగంగానే నవంబర్ నెలలో అమరవీలను స్మరిస్తూ గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనోద్యమ నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను పంచిందని, వెట్టిచాకిరి, దొరల దౌర్జన్యాలను, ఫారెస్ట్ వాళ్ళ దౌర్జన్యాలను వ్యతిరేకించి బలమైనటువంటి విప్లవోద్యమాన్ని నిర్మించిందని ఈ నిర్మాణ క్రమంలో అనేకమంది కామ్రేడ్స్ పార్టీ తొలి రాష్ట్ర కార్యదర్శి పోట్ల రామ నరసయ్య , విప్లవ మేధావి కామ్రేడ్ నీలం రామచంద్రయ్య విద్యార్థి నాయకుడు శ్రీపాద శ్రీ హరి బత్తుల వెంకటేశ్వరరావు, కాంచనపల్లి అమర వీరులు ముస్మీ అమరవీరులు, సురేష్ అన్న సైదులు మురళి , గణేష్ ఎల్లన్న పగడాల వెంకన్న నేటి లింగన్న వరకు అనేకమంది వీరులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో రాజ్యం కాల్చి చంపింది .భారత విప్లవోద్యమ అగ్ర నాయకులైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,రవె న్న ,దొరన్న మాధవన్న, బాటన్న తోపాటు అనేకమంది తుది శ్వాస వరకు పోరాడారని. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన కర్తవ్యం అని తెలిపారు.

ఈ ర్యాలీలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల నాయకులు తోకల వెంకన్న రామచంద్రుల మురళి దబ్బా వెంకట నర్సు, చందు వీరన్న, భగవాన్, హెూలీ ఏఐకేఎంఎస్ మండల నాయకులు రమణారెడ్డి, భాష ఎర్రమళ్ళ వెంకన్న, వెంకట నర్సు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల ఉప్పలయ్య, పుణేష్ , ఐలయ్య, సహదేవ్, కృష్ణ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆర్థిక బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి

- దళారుల బెదడ అరికట్టేందుకు కొనుగోలు కేంద్రాలు
- జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్





సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జి కొత్తపల్లి, చిన్ననేమిల, గోరెంట్ల గ్రామలలో ఐకేపీ మరియు పిఏసిఎస్ సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ.... రైతుబంధు రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఆయన అన్నారు. దళారుల బెరద అరికట్టందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు, దళారుల మాటలు నమ్మి రైతులు మొసపోవొద్దు అని అన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2060/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2040/- రూపాయలు మద్దతు ధర రైతులకు అందిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చెర్మన్ కనకంటి వెంకన్న, జడ్పీటీసీ కన్నా సూరంభ /వీరన్న ,ఎంపీడీఓ సరోజ ,వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి,మండల సర్పంచ్లల ఫోరమ్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,తెరాస జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న,మున్నా మలయ్య, సంజీవ రెడ్డి, మోడెము వెంకన్న మరియు ఎంపీటీసీ శీరంశెట్టి వెంకన్న,సర్పంచ్లు సూరారపు గౌతమి /రాజు, దమర్ల వెంకన్న మరియు పిఏసిఎస్ డైరెక్టర్ సంజీవ రెడ్డి,ఏపీఎం సమ్మయ్యా , సీసీ నాగార్జున,రమేష్, ఏఈవో లు మరియు తెరాస నాయకులు వెంకట్ నర్సింహా రావు, జిలకర చెంద్రమోల్లి , బొబ్బిలి ఉపలయ్య, తిరుమల్ రావు, రావుల వెంకన్న మరియు తెరాస నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com